

# వైఎస్ఆర్ కడప వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 06 ఏప్రిల్ 2026


### కైలాస పర్వత వాహన సేవలో గంగా
## రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి

ప్రొద్దుటూరు అర్బన్,ఏప్రిల్ 5, ప్రభాత వార్త

స్థానిక రామేశ్వరంలోని పెన్నా నది తీరాన సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతి ష్టితమైన శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థా నంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం అభిషేకాలు, హో మము, కలశ పూజ జరిగాయి. సాయంత్రం 6 గంటల నుంచి లలితా సహ స్రనామ స్తోత్ర కుంకుమార్చన జరిగింది. అనంతరం రాత్రి 8 గంటల నుంచి స్వామి అమ్మవార్లను కైలాస పర్వతము వాహనంపై రామేశ్వరం పురవీధుల్లో గ్రామోత్సవము నిర్వహించారు. కార్యక్రమములో భక్తులు పాల్గొన్నారు.



### ఎన్.హెచ్ రోడ్డు భూ సేకరణ సమస్యల
## పరిష్కారణకై నేడు జాయింట్ కలెక్టర్ రాక

రాజుపాళెం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వేంపల్లిచాగలమర్రి జాతీయ రహదారి భూసేకరణ సమస్యల పరిష్కారణకై సోమవారం జాయింట్ కలెక్టర్ కొర్రపాడు, రాజుపాలెం, వెల్లాల గ్రామాలలో రైతులతో సమావేశమై భూసేకరణ విషయంలో రైతుల సమస్యలను పరిష్కరించుటకు వస్తున్నట్లు మండల రెవెన్యూ కార్యాలయం అధికారులు తెలిపారు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 9 గంటలకు కొర్రపాడు గ్రామ సచివాలయం నందు కొరపాడు గ్రామ రెవిన్యూ రైతులతో, 11.30లకు మండల పరిషత్ సమావేశ భవనం నందు రాజుపాలెం, వెలవలి గ్రామాల రెవిన్యూ రైతులతో, మధ్యాహ్నం 3 గంటలకు వెల్లాల గ్రామ సచివాలయం నందు వెల్లాల, పగిడాల, అరకటవేముల, టంగుటూరు గ్రామ రెవెన్యూ రైతులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సేకరణ రైతులు పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

### దాహం తీర్చే నీటి పథకం పైనా
# దయలేదా?

- ఏడేళ్ల తర్వాత పూర్తికి కూటమి అడుగులు
- 17 వేలమందికి నీరందించే పథకానికి మోక్షం
- చేసిన పనుల కంటే ఎక్కువ నిధులు కాంట్రాక్టర్కు చెల్లింపు?

పాలకుల పగ ఎవరి మీ? ప్రజల మీదనా, ప్రత్యర్థి రాజకీయ పార్టీ మీదనా? ప్రభుత్వ పథకాలు సొంత ఆస్తి లాగా భావిస్తారా? వారి ఇంటి నుంచి ఇచ్చినట్లు అనుకుంటారా? దాహం తీర్చే నీటి పథకాల పైనా ఎందుకు పగ పట్టి సాధిస్తారు. ఒక ప్రభుత్వం మొదలు పెడితే ఇంకొక ప్రభుత్వం పూర్తి చేయకూడదా? ఇదెక్కడి వైపరీత్యం. ఎవరిని సాధించినట్లు? ఏమి సాధించినట్లు? పాలకుల కక్షపూరిత విధానాలతో ఏడేళ్ల మూలన పడ్డ ఓ మంచినీటి పథకం వివరాలకు సంబంధించి వార్త అందిస్తున్న కథనమిది.



రోమాల గుట్టపై నిర్మించిన నీటి నిల్వ ట్యాంక్

రాజంపేట, ఏప్రిల్5 ప్రభాతవార్త

రాజంపేట మండలంలోని మందరం, పోలి, సీతారాంపురం, ఊటుకూరు, మిట్టమీద పల్లె, కూచివారిపల్లె గ్రామపంచాయతీలకు చెయ్యేరు నది నుంచి సురక్షి త జలాలను అందించేందుకు నాబార్డ్ ద్వారా త్రాగునీటి సరఫరా కోసం 201718 ఆర్థిక సంవత్సరంలో 10 కోట్ల అంచనా వ్యయంతో అత్తిరాల నీటి పథకం మంజూరు అ యింది. ఆరు గ్రామపంచాయతీలో 17 వేల మంది జనాభాకు నీరు అందించేందుకు ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. 20 కిలోమీటర్ల పైప్లైన్ ఏర్పాటు చేసి మందిరం సమీపంలోని గొల్లపల్లి, రాజంపేట శివారులోని గాలివారి పల్లె వద్ద సంపులు కూడా నిర్మించారు. అంతేకా కుండా రోమాల గుట్టపై ప్రస్తుతం జగనన్న కాలనీ వద్ద భారీ ట్యాం కు కూడా నిర్మించారు. సుమారు 7.5 కోట్ల నిధులు కూడా ఖర్చు చేశారు .2019 ఎన్నికల తర్వాత ఈ నీటి పథకం అటక ఎక్కింది. రోమాల గుట్టపై కాలనీ జగనన్న కాలనీ నిర్మిస్తున్నా ఈ పథకం పూర్తి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ పనులు చేసిన సబ్ కాం ట్రాక్టర్ ఇంతలోపే మరణించాడు. ముఖ్య కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. జగన్ సర్కార్ కూడా పథకాన్ని పూర్తి చేసేందుకు ఏ దశలోనూ ప్ర యత్నించిన దాఖలాలు లేవు. అప్పటి వైసీపీ స్థానిక నేతలు కూడా ఈ పథకాన్ని పూర్తి చేయాలని చొరవ చూపిన వారే లేరు. ఫలితంగా ప్రజల దాహం తీర్చడానికి శాపంగా మారింది. దీనికి తోడు గత కాంట్రాక్టర్కు చేసిన పనుల కంటే లక్షలాది రూపాయల నిధులు ఇప్పుడు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ఎక్కువగా బిల్లులు చేశారని సమా చారం. దీనిపై ఆర్ డబ్ల్యు శాఖ అధికారులు దిక్కు తోచక మల్లగు ల్లాలు పడుతున్నారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని పూర్తి చేయాలని ఉద్దేశంతో గత ఎడాది ప్రతి పాదనలు సిద్ధం చేసింది. వారం రోజులు క్రితం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పెండింగ్ పనుల పూర్తికి 1. 55 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఏ ఏ పనులు పెండింగ్ ఉన్నాయో పరిశీలించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాల్సి ఉందని రాజంపేట మండల ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ రాజేష్ తెలిపారు. సమగ్ర అంచనాలను సిద్ధం చేసి ఉన్నత అధికారులకు పంపుతామన్నారు. ఆ తర్వాతనే



గాలివారి పల్లె వద్ద నిర్మించిన ఓహెచ్ఎంఆర్

## విద్యుత్ వైర్లు తగిలి ఆర్టీసీ బస్సు దగ్ధం

ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు... తప్పిన ప్రమాదం..

ప్రయాణికులు సురక్షితం...రవాణా శాఖ మంత్రి..



వేంపల్లె :ఏప్రిల్ 05 ప్రభాతవార్త

వేంపల్లి మండలం లోని వీరన్నగట్టుపల్లి వద్ద లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు తగిలి ఆర్టీసీ బస్సు దగ్ధం. అయ్యింది. ఆదివారం కదిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేంపల్లి నుంచి కదిరికి వెళ్తుండగా వీరన్నగట్టుపల్లె వద్ద జరిగిన ప్రమాదం జరగడంతో త్రుట్టిలో పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ వైర్లు బస్సు టాప్ పై తగలడంతో ఆర్టీసీ బస్సులో చెలరేగిన మంటలు చెలరేగాయి. బస్సులో ప్రయాణిస్తున్న 18 మంది ప్రయాణికులు కేకలు వేయడంతో ఆర్టీసీ బస్సును డ్రైవర్ ఆపివేయడంతో సురక్షితంగా బయట పడ్డారు. క్రమేపి మంటలు వ్యాపించడంతో పూర్తిగా దగ్ధమైన ఆర్టీసీ బస్సు కాలి పోయింది. ఫైర్ అధికారులకు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. విషయం తెలుసుకొని ఆర్కే వ్యాలీ సిఐ శంకర్ రెడ్డి, చక్రాయపేట ఎస్ఐ చంద్రశేఖర్, విద్యుత్ అధికారులు, ఆర్టీసీ అధికారులు వచ్చి సంఘటనపై కండక్టర్, డ్రైవర్ ను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్ నిరక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. డ్రైవర్, కండక్టర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ప్రయాణికులు సురక్షితం...రవాణా శాఖ మంత్రి..

వేంపల్లి మండలం లో నీ వీరన్నగట్టుపల్లి సమీపంలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదం గురించి రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం నీ అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల కు డ్రైవర్ అప్రమత్త త తో ప్రాణ నష్టం తప్పిందన్నారు, బస్సు లో ప్రయాణం చేస్తున్న 21 మంది సురక్షితంగా ఉన్నారన్నారు. డ్రైవర్ చాకచక్యం గా వ్యాహరించడం తీరు పట్ల మంత్రి అభినందనలు తెలిపారు.

## విద్యతోపాటు బుద్ధిని నేర్పే పాఠశాలను ఎంచుకోండి

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

విద్యుతో పాటు బుద్ధిని ప్రసాదించే పాఠశాలలను విద్యార్థులు ఎంచుకోవాలని చాగలమర్రి పీఠాధిపతి అభినవ శంకరానంద స్వామీ తెలిపారు. స్థానిక ఈశ్వర్రెడ్డినగర్లోని అక్కదేవతల ప్రక్కన నూతనంగా ప్రారంభించిన శ్రీ రవీంద్ర పాఠశాలలో విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్య పాఠశాలల్లో బుద్ధి ఇంటిలోని తల్లిదండ్రులతో నేర్చుకోవాల్సిన పరిస్థితి ఇప్పుడు లేదని విద్యాబుద్ధులు కూడా తల్లిదండ్రులు పాఠశాలకే వదిలేస్తున్నారని గత్యంతరం లేని పరిస్థితుల్లో అవి రెండూ ఒకే చోట లభ్యమయ్యే పాఠశాలను ఎంచుకోవాలన్నారు. గణపతి లాంటి బుద్ధి కుమారస్వామి లాంటి శౌర్యం హనుమంతుడి లాంటి కార్యసిద్ధి ప్రతి విద్యార్థి పొందాలన్నారు. మొదటి అడుగు నుంచి భవ్యమైన సమాజ నిర్మాణ కొరకు సమాజ భవిష్యత్తు దివ్యంగా భవ్యంగా మారాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మర మనసులతో పని చేయు స్తున్నారని మనిషి మనీషిగా మారాలన్నారు. పాఠశాలలు శ్రీ రవీంద్ర విద్యాసంస్థలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇటువంటి స్ఫూర్తి గల పాఠశాలలో పాలుపంచుకోవడం తమకు గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రా విద్యా సంస్థల వ్యవస్థాపకుడు పల్లెటి ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ రాజా రామ్మోహన్ రెడ్డి, సాధన విద్యాసంస్థల చైర్మన్ బుక్క సముద్రం వెంకటేశ్వర రెడ్డి, గీతాంజలి హై స్కూల్ వ్యవస్థాపకుడు సగిలి శివరామిరెడ్డి, మీగడ చంద్రశేఖర్ రెడ్డి, కొత్తపల్లె మాజీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, బాల సుబ్బారెడ్డి, సుధీర్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## బాబు జగ్జీవన్ రావు జయంతి వేళ మోరే వెంకట సాహిత్యకు సన్మానం

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన యువ మోరే వెంకట సాహిత్య జాతీయ స్థాయి యువ పార్లమెంట్ 2026కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ఎంపికయిన సందర్భంగా ఉపాధ్యాయుల మండలి ఆదివారం ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఘనంగా సత్కరించారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒంటెరు శ్రీనివాసులరెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఈ కార్యక్రమంలో "మేఐహెల్ప్యూ ఫౌండేషన్" వ్యవస్థాపకులు మోరే లక్ష్మణరావు, డాక్టర్ ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యుడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, జింక సుబ్రమన్యం, అహ్మద్, మునీంద్ర ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ప్రొద్దుటూరు వంటి పట్టణం నుంచి 20 ఏళ్ల యువతి జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్కు ప్రతినిధ్యం వహించడం నిజంగా గర్వకారణం" అని తెలిపారు. "యువతలో నాయకత్వం, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య అవగాహన పెంపొందించడంలో సాహిత్య ఆదర్శంగా నిలుస్తోంది" అని అభినందించారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన మోరే వెంకట సాహిత్య భావోద్వేగంతో స్పందిస్తూ "ఈ గౌరవం నా ఒక్కరిది కాదు.. నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరి ఆశీర్వాదమని ఈ రోజు నాకు ఎంతో ప్రత్యేకమని బాబు జగ్జీవన్ రామ్ జయంతి రోజున ఈ సన్మానం అందుకోవడం నా జీవితంలో మరచిపోలేని క్షణం" అని తెలిపారు. అలాగే ఆమె మాట్లాడుతూ "సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతోనే యువ పార్లమెంట్లో పాల్గొంటున్నాను. నా రాష్ట్రం గౌరవాన్ని దేశ స్థాయిలో నిలబెట్టేందుకు నా వంతు కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు సాహిత్యకు శాలువా కప్పి, స్మారక చిహ్నం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు యువతులు ఆమె విజయాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన మోరే వెంకట సాహిత్యకు స్థానికంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



## ఐక్యంగా శోభాయాత్ర నిర్వహించాలని తీర్మానం

రూట్ మ్యాప్, నిధుల సమీకరణపై హిందూ సంఘాల చర్చ

పులివెందుల,ఏప్రిల్ 5, ప్రభాత వార్త :

పులివెందులోని శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ఆదివారం సాయంత్రం హనుమాన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని నిర్వహించనున్న శోభాయాత్రపై హిందూ సంఘాల ప్రతినిధులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. రాబోయే మే నెలలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పట్టణం లోని హిందువులు ఐక్యంగా కలిసి శోభాయాత్రను నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. శోభాయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్, నిధుల సమీకరణ, నిర్వహణ పద్ధతులపై విస్తృతంగా చర్చించారు. శోభాయాత్రను క్రమశిక్షణతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ప్రతినిధులు సూచిం చారు. అలాగే శోభాయాత్రలో భాగంగా నిర్వహించనున్న వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు. ఇంకా సమగ్ర ఏర్పాట్ల కోసం త్వరలోనే మరో సమావేశాన్ని నిర్వహించ నున్నట్లు హిందూ సంఘాల ప్రతినిధులు వెల్లడించారు.



హనుమాన్ యాత్ర పై హిందూ సంఘాల చర్చ

### షార్ట్ ఫిలిం తీయడానికి వెళ్లి...
## పుష్పగిరి వద్ద నదిలో ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థుల గల్లంతు

ఇద్దరి మృతదేహాలు లభ్యం

రాజంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

సెలవు రోజున షార్ట్ ఫిలిం తీయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృత్యువాత పడిన ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థుల ఉదంతం ఇది. కడప నగరంలోని ఇంజనీరింగ్ కళాశాలలో పొందుతున్న 8 మంది విద్యార్థులు పుష్పగిరి వద్ద షార్ట్ ఫిలిం తీయడానికి ఆదివారం ఉదయం వెళ్లారు. ఫ్రెంట్ లైన్ ప్రెస్ పేరుతో వారు షార్ట్ ఫిలిం తీస్తున్నారు. మధ్యాహ్నం వరకు గ్రామంలోనే కలిపారు. భోజనానికి ముందు కొద్దిసేపు స్నానం చేసేందుకు నదిలో దిగారు. వారిలో ముగ్గురు గల్లంతయ్యారు. మిగతా ఐదు మంది విద్యార్థులు కేకలు వేయడంతో అక్కడున్న గజతగాళ్లు అక్కడికి చేరుకున్నారు. మొదట హరిబాబు ఉదేహాన్ని వెలికి తీశారు. ఆ తర్వాత హర్షవర్ధన్ మృద్దేహం కూడా లభ్యమయింది. గల్లంతయిన కృష్ణ చైతన్య ఆచూకి ఇంకా తెలియ రాలేదు. ఈ విషయం తెలుసుకున్న వల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు గల్లంతయినిషం విద్యార్థులు తీయడంతో పెద్ద ఎత్తున పుష్పగిరి వద్దకు చేరుకున్నారు.ముగ్గురు విద్యార్థులు మృత్యు వాతపడంతో కే ఎస్ ఆర్ ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల్లో విషాదం నెలకొంది.





### 17వ శతాబ్దం నాటి
## చాముండి విగ్రహం వెలుగులోకి

మైదుకూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:

మైదుకూరు మండలం ఉప్పగుంటపల్లె లో గ్రామ పొలాల్లో నాగులపుట్ట 17వ శతాబ్దం నాటి చాముండి విగ్రహం బయలు పడి,వెలుగులోకి వచ్చినట్టు రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం తెలిపారు. చండ, ముండ అనే ఇద్దరు రాక్షసులను తన ఖడ్గంతో సంహరించడంతో ఆమెకు చాముండి (చాముండేశ్వరి) అను పేరు వచ్చిందని చెప్పారు. ఈమె పార్వతీదేవి ఉగ్ర అవతారమని, సప్తమాతృకలలో ఒకరిని, ప్రత్యేకమని తెలిపారు.



### శిల్ప వర్ణన

ఈ విగ్రహంలో చాముండేశ్వరి దేవి సుఖాసనములో (ఒక కాలు ఆసనముపై పరుండబెట్టి మరియొక కాలు సుఖంగా క్రిందికి విడవడం) కూర్చొని ఉందని చెప్పారు. కుడికాలు క్రింద ఒక తల, ఎడమ కాలు కింద రెండు తలలు (ముండా అనే రాక్షసుని) ఉన్నాయన్నారు. తలపై కిరీటం, కళ్ళు పెద్దవిగా, ముక్కు నొక్కు పోయినట్లుగా, చెవులకు పెద్దపెద్ద లోలాకులు ధరించి ఉందని వివరించారు. మెడలో కంటె,శేరు ధరించినట్లు, స్థనాలను ప్రస్ఫుటంగా శిల్పీకరించారు. ఉదరం బక్క చిక్కినట్లుగా, (సింహ మధ్యమం) సన్నని నడుం అద్భుతంగా చెక్కారన్నారు. ఉదరం నుంచి పిక్కల వరకు అర్ధచంద్రాకృతిలో ఉన్న వస్త్రాలను ధరించినట్లుందని తెలిపారు. కుడివైపు పై చేతిలో ఢమరుకం కింది చేతిలో ఖడ్గం, ఎడమ వైపు కింది చేతితో రాక్షసుని తల కేశాలను పట్టుకున్నట్లుగా, పై చేయి లో త్రిశూలం పట్టుకున్నట్లుగా చూపరులను ఆకర్షించే విధంగా చిత్రీకరించారన్నారు. చేతులలో కేయురాలు, ముంజేతి వలయాలు ఉన్నాయని చెప్పారు.

**స్థానిక ఆచారాలు** : నెల్లూరు జిల్లాలోని పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి తిరుణాల మరుసటి దినం పౌర్ణమి రోజున ఉప్పగుంటపల్లె మొలకల (కుంపటిలో సొద్దులు ,జొన్నలు, ఉలవల విత్తనాలు మొలకెత్తడం) పండుగ జరపడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఇక్కడ చాముండి దేవత ఉందని మాకు తెలియదని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

**స్థానిక కథ** : పెద్దిరెడ్డి అబ్బిరెడ్డి ఇంట్లో తిరుమల రామయ్య యాదవ్ పాలేరుగా పనిచేసేవారన్నారు. ఇతనికి ఒక రోజు పెంచలకోనల లక్ష్మీనరసింహస్వామి ఒళ్ళులోకి రావటంతో అబ్బిరెడ్డి ఇంట్లో దేవుని మూల లో ఇసుకను ఏర్పాటు చేశాక ఆ ఇసుకలో స్వామి పాదాలు పడ్డాయని. గ్రామస్తులు కథలుగా చెబుతున్నారని రచయిత వివరించారు. ఆ పాదాల కొలతలను తీసుకొని తయారుచేసిన పాదుకలు ఇప్పటికీ ఉండడం గమనార్హమని వివరించారు. వీటిని ఇప్పటికీ ఉప్పగుంటపల్లె మొలకల తిరుణాలకు తీసుకురావడం ఆనవాయితీగా వస్తుందని వెల్లడించారు.







# భూమి పూజ



గాలివీడు. ఏప్రిల్ 5. ప్రభాతవార్త.
మండలం లోని గోరాన్ చెరువు గ్రామం దాసరి వాండ్ల పల్లి లో ఈ నెల 7,8,9 తేదీల లో నల్ల గుట్టలో ప్రతిష్టాత్మకంగా నూతనంగా నిర్మించిన శ్రీ అసర్ల గంగమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్ఠ జరుగుతున్న కారణంగా ఉత్సవ విగ్రహం ఉంచటానికి గ్రామ ప్రజలు తీర్మానం తో పల్లి నడిబొడ్డున వేద పండితులు జ్యోతి నరసింహ శంకర్ గారిచే ఆదివారం గ్రామ ప్రజలు సమక్షంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొని కార్యక్రమం పూర్తి చేశారు.

# పీడిత జనోద్ధరుడు బాబు జగ్జీవన్‌రామ్



నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చౌడేపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త
మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రావ్ పీడిత జనోద్ధరుడని ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడారు. ఆదివారం ఆయన జయంతిని పురష్కరించుకొని స్థానిక బీసీకాలనీలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. కష్టకాలంలో బడుగు, బలహీన వర్గాలకు ఆయన అండగా నిలచారని గుర్తు చేసారు. సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చేందుకు కృషి చేసిన మహనీయుడన్నారు. బ్యాంకు రెడ్డెప్ప ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిన్నరెడ్డెప్ప, నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నరసింహులు, పగడాల గోవిందు, సుబ్రమణ్యం, కోటూరు మల్లికార్జున, ఎస్. రెడ్డెప్ప, రెడ్డెప్ప, బస్టాండు శేఖర్, నాగరాజ, నరసింహులు, ఒడులపేట శేషాద్రి, కూరపర్తి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం అనే సూత్రాన్ని బోధించిన గొప్ప నాయకుడు

## మంత్రి మండిపల్లి



రాయచోటి ఏప్రిల్ 5 ప్రభాతవార్త
సమానత్వం అనే సూత్రాన్ని బోధించిన గొప్ప నాయకుడు ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించాలని కాంక్షించిన దూరదృష్టి గల వ్యక్తి మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరిస్తూ ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు.

# రామసముద్రం మండలకేంద్రంలో బిజెపి పండిట్ దీనదయాళ్ ప్రశిక్షణ మహాబియాన్



రామసముద్రం ఏప్రిల్ 5 ప్రభాతవార్త
రామసముద్రం మండల కేంద్రంలో ఆదివారం పండి ట్ దీనదయాళ్ మహాబియన్ మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో అమరావతిప్రయివేట్ కాలేజి భవనంలో కార్యక్రమం మండలబిజెపి అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం ఉదయం బిజెపి నాయకులు, కార్యకర్తలు జ్యోతి ప్రజ్వలన వెలిగించి ప్రారంభించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండలస్థాయి మండలంలోని గ్రామాల బూతులు నుండి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తులు మాట్లాడుతూ సైదాంతిక భూమికతను క్లుప్తంగా వివరించారు. కార్యాచరణ, బూత్ మేనేజ్ మెంట్ పలు విషయాలు చర్చించడం జరిగింది. కాలంసాన్ని మరియు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నా పథకాలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ క సమావేశంలో పాల్గొన్నా ఒబీసీ మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండిఆనంద్, పులినరేంద్ర అధ్యక్షులు జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శివ జ్యోతి, బండి ఆనంద పులి నరేంద్ర, మధుసూదన్ నరసింహులు, నానబాలకుమార్, బిజెపి కృష్ణమూర్తి, చంద్రారెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, చలపతి నవీన్,సుబ్రహ్మణ్యం, సుకుమార్, రెడ్డెప్ప, శేఖర్, వీరకుమార్, జనార్ధన బిజెపి కార్యకర్తలు హాజరయ్యారు.

# మదనపల్లెలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు



విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

మదనపల్లె, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:
పట్టణంలో వైన్‌షాపుల వేదికగా క్రైమ్ పెరుగుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లత మాట్లాడుతూ పట్టణంలో వైన్‌షాపు యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపులు నడుపుతున్నారని 24గంటలు మద్యం దొడ్డిదారిన విక్రయింపులు జరుగుతున్నాయని బెల్ట్‌షాపులు విపరీతంగా పెరిగాయిన, ఎక్సైజ్ పోలీస్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తూ వైన్‌షాపు యజమానులతో మిలాఖత్ అయ్యారని తెలిపారు. వైన్‌షాపులతో పాటు పట్టణంలో క్రైమ్ కూడా పెరుగుతుందని తెలిపారు. మద్యం మత్తులో యువత దారుణాలకు పాల్పడుతున్నారని పట్టణంలో జరిగే ప్రతి క్రైమ్ వెనుక మద్యం మత్తులో విచక్షణ కోల్పోవడం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పి స్పందించి పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వైన్‌షాపులను వారికి సహకరిస్తున్న ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సుగంధ పరిమళాల నడుమ

# శ్రీకోదండ రామస్వామి పుష్పయాగం

ఒంటిమిట్ట ఏప్రిల్.05..(ప్రభాతవార్త)
ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని 10వరోజు ఆదివారం సాయంత్రం టీటీడీ పరిరక్షణలో ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ సుగంధ పరిమళ పుష్ప తరువుల సువాసనల వెల్లువలో భక్తిరస మాధుర్యంగా విశేష సంఖ్యలో ఆలయానికి తరలివచ్చిన భక్త జన సమూహంతో శ్రీ సీతారామ లక్ష్మణ స్వాముల పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిరక్షకులు వేదికను వివిధ రకాల పుష్పాలతో ముస్తాబు చేశారు. ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో,, దగదగా మెరిసే కనక భూషణములతో వివిధ రకాలైన పుష్పాలతో నైనానందకరంగా సుందర వదనంగా అలంకరించి పలకపై ఆసీనులను గావించారు. మంగళ వాయిద్యాల ,వేదమంత్రాల నడుమ స్వామివారి పుష్పయాగం వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. సన్నజాజి, కనకాంబరం, గులాబీ ,చామంతి, తులసిదళం, గన్నేరు, మాచిపత్రి, మొగలి పుష్పాలు వంటి సువాసన పూలతో స్వామివారికి పుష్పనీరాజనం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి 3 టన్నుల పుష్పాలు భక్తి ప్రభక్తులతో దాతలు విరాళంగా అందజేయడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రజలను కాపాడాలని బ్రహ్మోత్సవాల్లో తెలిసి తెలియక చేసిన దోషాలు నివృత్తి అయ్యేందుకు ఈ యాగాన్ని నిర్వహించడం జరిగింది. భగవంతుడికి అర్చకులు అందించే నిత్య కైంకర్య పూజా విధాన క్రతువుల్లో లోపాలు ఏమైనా ఉంటే నివారించేందుకు ప్రాయశ్చిత్తంగా స్వామివార్లకు పుష్పయాగం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తండోపతండాలుగా రామాలయానికి తరలివచ్చి ఏకశిలా నగర కోదండరామస్వామికి అర్చకులు నిర్వహించే పుష్పయాగంలో పాల్గొని తనివి తీర రామనామ కీర్తనలతో నేత్రపర్వంగా వీక్షించి తన్మయత్వంలో మునిగిపోయారు.. పుష్ప యాగం అనంతరం శ్రీ సీతారామ స్వామికి ఏకాంత సేవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన ప్రజలందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీవో ప్రశాంతి, శ్రీనివాసులు, ఆలయ సూపర్నెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.










# ఎంపిడిఓ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి

రామసముద్రం ఏప్రిల్ 5 ప్రభాతవార్త
రామసముద్రం మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ చరవాణి ద్వారా ఆయన జగ్జీవన్ గురించి వివరాలు అడగ్గా ఆయన మాట్లాడుతూ. భారతదేశ స్వాతంత్ర సమరయోధుల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి పాత్ర అమోఘమైనదని, గాంధీ తలపెట్టిన క్విట్ ఇండియా ఉద్యమంలోను, చెప్పండి శాసనోల్లంఘన ఉద్యమంలోనూ బ్రిటిష్ వారితో పెద్ద ఎత్తున పోరాడి ఆనాడే జైలుకెళ్ళిన చరిత్ర ఉందని, కలకత్తాలో చదువుతూ ఉండగా ఉద్యమంలో, 35 వేల మందితో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి భారతదేశ నాయకులు జగజ్జీవన్ రామ్ పోరాటం గురించి చర్చించుకునేలా చేసాడని వీరు కొనియాడారు. 34 సంవత్సరాలు కేంద్రమంత్రిగా 50 సంవత్సరాలు పార్లమెంటు సభ్యునిగా ప్రపంచ రికార్డు సాధించాడని, భారతదేశంలో కేంద్ర మంత్రిగా వివిధ శాఖల్లో పని చేసినప్పుడు, ప్రజా సంక్షేమ సంస్కరణలు తెచ్చి, రేషన్ షాప్ వ్యవస్థను, ఆహార గిడ్డంగులను, విత్తనాల నిలువుదల



గిడ్డంగులను హరిత విప్లవం ద్వారా సాధించిన యోధుడని వీరు తెలియజేశారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ తోను, రాజ్యాంగ సభలో అంబేద్కర్ తోను కలిసి పోరాటం చేసిన ఏకైక నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ని, భారతదేశ పోరాటంలో అంబేద్కర్ రైటర్ అయితే జగ్జీవన్ రావ్ ఫైటర్ గా వ్యవహరించాడని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# 30 శాతం ఐఆర్ ప్రకటించాలి

## మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి డిమాండ్

మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త.
రాష్ట్రంలో 12వ వేతన సవరణ (పిఆర్సి) అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం వెంటనే 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని అఖిల భారత సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మదనపల్లెలోని ఎస్టీయు భవన్ లో జరిగిన ఉపాధ్యాయ సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. 2023 జూలై నుండే 12వ పీఆర్సీ అమలు కావాల్సి ఉన్నప్పటికీ, ఇంతవరకు కమిటీ చైర్మన్‌ను నియమించకపోవడం శోచనీయమన్నారు. 11వ పీఆర్సీ బకాయిలు, పెండింగ్‌లో ఉన్న డీఏ, సరెండర్ లీవ్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. సీపీఎస్, జీపీఎస్ విధానాలను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, అలాగే ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశం ప్రారంభంలో బాబు జగజీవన్ రామ్, ఎస్టీయు ఉద్యమకారుడు వీణ విజయరామరాజు



వర్ధంతి ల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన, డివిజనల్ కన్వీనర్లు శ్రీనాథ్, బ్రహ్మానందం, రాష్ట్ర కౌన్సిలర్లు గిరిధర్ నాయక్, రాజారెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రభాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, లింగమూర్తి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, ఎల్లారెడ్డి, అశోక్, చలపతి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్లకు 12 నెలల వేతనం ఇవ్వాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని డిమాండ్


బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచే స్తున్న ఉపాధ్యాయులకు 12 నెలల పూర్తి వేతనం చెల్లించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి 12 నెలల ఫీజులు వసూలు చేస్తూ, ఉపాధ్యాయులకు మాత్రం కేవలం 10 నెలల వేతనం మాత్రమే చెల్లించ డం అన్యాయమని విమర్శించారు. చదువుకు తగ్గ ఉ ద్యోగాలు లభించక ప్రైవేట్ టీచర్లుగా పనిచేస్తున్న వారిపై యాజమాన్యాలు దా రుణంగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. ఏప్రిల్ చివరి నుండి వేసవి సెలవులు ఇచ్చి, జూన్‌లో పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు మే నెలలో జీతం చెల్లించకపోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొ న్నారు. ఈ పరిస్థితుల్లో కుటుంబాన్ని ఎలా పోషించాలనే ఆందోళన టీచర్లలో నెలకొంటోందని, ఒకవైపు తల్లిదండ్రుల నుంచి పూర్తి ఫీజులు వసూలు చేస్తూ, మరోవైపు ఉపాధ్యాయులకు తగిన వేతనం ఇవ్వకపోవడం సరైంది కాదని అ న్నారు. ఇక వేసవిలో మండుటెండల్లో కూడా అడ్మిషన్ల కోసం టీచర్లను విని యోగించుకోవడం, ఒంటిపూట పాఠశాలల నిర్వహణ సమయంలో మధ్యా హ్నం తర్వాత కూడా వారికి విశ్రాంతి ఇవ్వకపోవడం అన్యాయమని విమర్శిం చారు. ఈ సమస్యలపై ప్రభుత్వం, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవా లని, లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ముడియం చిన్ని హెచ్చరించారు.

## నేడు పాలసముద్రం

# నీటి భద్రత సమావేశం




చిన్నమండెం ఏప్రిల్ 05 ప్రబాతవార్త:
మండలం లోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లి దగ్గర ఉన్న పాలసముద్రం నీటి భద్రత నీటి సంఘాల బాధ్యత కార్యక్రమం జిల్లా కలెక్టర్,మరియు టీడీపీ నియోజకవర్గ నాయకులు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మిప్రసాద్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరగనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు మూగి రెడ్డెప్ప తెలిపారు. కావున కార్యకర్తలు మండల కమిటీ నాయకులు కు, క్లస్టర్ ఇంచార్జి లకు, యూనిట్ ఇంచార్జి లకు, బూత్ ఇంచార్జి లకు, గ్రామ కమిటీ అధ్యక్షులు కు గ్రామ కమిటీ నాయకులుకు అందరు సోమవారం ఉదయం 9.30గంటలకు కేశపురం గ్రామం రెడ్డి వారిపల్లి దగ్గర ఉన్న పాలసముద్రం చెరువు దగ్గరికి చేరుకోవాలని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమంలో ఇరిగేసేన్ ఈఈ , డీఈ , ఏఈ మరియు డ్వామా పిడి ఉపాధిహామీ డిపార్ట్మెంట్ వారు అందరు పాల్గొన్నున్నారు . కావున మండలం లోని 13గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొని విజయవంతం చేయాలనీ ఆయన కోరారు.

# నాయకులు కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి వున్నా : గువ్వల



చౌడేపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త
పార్టీని నమ్ముకొన్న నాయకులు, కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి వున్నానని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అన్నారు. మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ దాదేపల్లిలో ముస్లిం మైనార్టీ సోదరుడి ఇంట జరిగిన వివాహ మహోత్సవంలో ఆయన పాల్గొని నూతన వధూవరులను దీవించారు. దుర్గసముద్రం మాజీ సర్పంచు, పార్టీలో సీనియర్ నాయకుడు వెంకట్రమణ అనారోగ్యంతో వుండగా ఆయన్ను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీలో కష్టపడ్డ వారికి ప్రాధాన్యత వుంటుందన్నారు. యువగళం నేత, మంత్రి నారా లోకేష్‌నాయుడు నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలకు మంచి అవకాశాలుంటాయన్నారు. తేదేపా నాయకలు శ్రీధర్‌రాజు(గిరి), విజయ్‌భాస్కర్‌రెడ్డి, హామీద్ ఖాన్, ఎస్ఎండిఘనీ, హైదర్‌భాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో స్కూటర్ ఢీ : ఒకరికి గాయాలు



ప్రమాదానికి కారణమైన ఆటో స్కూటర్లు క్షతగాత్రుడు

చౌడేపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త
ఆటో స్కూటర్ ఢీకొనగా ఒకరు తీవ్ర గాయాలపాలైన సంఘటన ఆదివారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. చౌడేపల్లి-బోయకొండ ప్రధాన రహదారిలో బీసీ కాలనీకి కూత వేటు దూరంలో బోయకొండ నుంచి టెంకాయలను తరలిస్తున్న ఆటో చౌడేపల్లి నుంచి వెళుతున్న స్కూటర్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బోయకొండ క్రాస్‌కు చెందిన స్కూటరిస్టు హరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ అతన్ని ప్రైవటు వాహనం ద్వారా పుంగనూరు ఆసుపత్రికి తరలించారు.


# కోసువారిపల్లి డబుల్ రోడ్డుకు తారు రోడ్డు ఎప్పుడు!



తంబళ్లపల్లె ఏప్రిల్ 5 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె మండల కేంద్రం నుండి కోసువారి పల్లి పంచాయతీ పరిధిలోని పాపనచెరువుపల్లె వరకు ఎనిమిది కిలోమీటర్లు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయింది. అయితే తారురోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు పనులు ప్రారంభించే సుమారు 10 నెలలు కావస్తున్నా తారు రోడ్డు పనులు ప్రారంభించలేదు. అదేవిధంగా దయ్యాలవారిపల్లి, తంబళ్లపల్లి సమీపంలోని కృష్ణారెడ్డి బోరు వద్ద బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రోడ్డుపై కంకర తేలి పోవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రయాణించడానికి పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది.

# ఆధునిక వైద్యంతో వ్యాధుల నివారణ

## ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:
ఆధునిక వైద్య సేవలతో వ్యాధులు పూర్తిగా నివారించవచ్చని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం మదనపల్లెలో నూతనంగా నిర్మించిన మా హాస్పిటల్, ఐవీఎఫ్ సెంటర్ భవన ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మదనపల్లెలోని ఖరీదైన విషనరీలను ఏర్పాటు చేసి మా హాస్పిటల్‌ను ప్రారంభించారని, ఇక్కడి ప్రజలు సౌకర్యాలను ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. డాక్టర్ అవినాస్ లగడపాటి మాట్లాడుతూ మదనపల్లెలోనే పుట్టి పెరిగిన మాకు ఇక్కడే ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఆశయంతోనే పెద్ద నగరాలలో ఉన్న వసతులతో మదనపల్లెలోనే ఖరీదైన మిషనరీలను ఏర్పాటు చేసి మదనపల్లె పట్టణంలోని మొట్టమొదటిసారిగా ఐవీఎఫ్ సెంటర్‌ను మా అసుపత్రి నందు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ అవినాష్ లగడపాటి (ఇంటర్‌నేషనల్ పెయిన్, క్రిటికల్ కేర్ నిపుణులు) డాక్టర్ దీపిక పుడోట (ఐవీఎఫ్, రిప్రోడక్టివ్ మెడిసిన్ నిపుణులు) వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.

# మదనపల్లెలో మా హాస్పిటల్ ఐవిఎఫ్ సెంటర్ ప్రారంభం

మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త.



పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మా హాస్పిటల్ ఐవిఎఫ్ సెంటర్ ఆదివారం ప్రారంభమైంది. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అవినాష్ లగడపాటి, డాక్టర్ దీపిక పూదోట లు అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో ల్యాబ్, ఐసీయూలు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ క్రిటికల్ కేర్, ప్రెగ్నెన్సీ, లాప్రోస్కోపీ ఆపరేషన్లతో పాటు, సంతానం లేని వారికి ఐవిఎఫ్ ద్వారా ప్రత్యేక చికిత్స అందిస్తామన్నారు. అలాగే అన్ని రకాల దీర్ఘకాలిక నొప్పులకు ప్లాస్మా థెరపీ, నర్వ్ బ్లాక్ వంటి అత్యాధునిక వైద్యం 24 గంటలూ అందుబాటులో ఉంటుందన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జనసేన ఇంచార్జి గంగారపు రాందాస్ చౌదరి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి నేతలు మార్పూరి సుధాకర్ నాయుడు, రాటకొండ బాబురెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ జంగాల శివరాం రాయల్ తదితరలు హాజరై వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కర్లింగ్ పోటీల్లో రవిచంద్ర విద్యార్థుల ప్రతిభ

### జాతీయ స్థాయి పోటీలకు అర్హత



గాలివీడు.ఏప్రిల్ 5. ప్రభాతవార్త.

ఒంగోలులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కర్లింగ్ పోటీల్లో రవిచంద్ర (సీబీఎస్ ఈ) పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నట్లు పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మనుయల్, సైజు థామస్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో గ్రేడ్ 8 విద్యార్థి మోహేంద్ర, గ్రేడ్ 7 విద్యార్థి దీప్షిత్ సాయి, గ్రేడ్ 6 విద్యార్థి అర్పాత్ అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారన్నారు. వీరి కృషి, పట్టుదల ఫలితంగా జట్టు రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇదే ఉత్సాహంతో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఇదిలా ఉండగా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ జట్టుకు ఎంపికైన ఈ విద్యార్థులు మే 15వ తేదీన నంద్యాలలో జరగనున్న జాతీయ స్థాయి కర్లింగ్ పోటీల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా పాఠశాల పి.ఈ. టి. శేఖర్ ను ప్రిన్సిపాల్ లిజా జాయ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## భవానీ సన్నిధిలో భక్త జనం



బోయకొండ, (చౌడేపల్లి), ఏప్రిల్ 5 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసి పోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూలైన్లలో యాత్రీకుల రద్దీ కనిపించింది. కొండ దినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేకాభిషేకం, అలంకరణ నిర్వహించారు. తీవ్ర ఎండను సైతం లెక్క చేయకుండా రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. యాత్రీకులతో ఆలయ ప్రాంగణం గంగమ్మ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం, అధికార, అర్చక సిబ్బంది భక్తులకు సేవలందించారు.

**ప్రత్యేక ఏర్పాట్లు :**

వేసవిలో యాత్రీకుల కోసం కొండపైన ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించినట్లు ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. ముఖ్యంగా ఎండ తీవ్రత అధికంగా వుండటంతో చలువ పందిళ్ళు, నడక మార్గంలో కాళ్ళుకు మంటలు రాకుండా తెల్లటి సున్నం వంటివి, క్యూలైన్లలో భక్తుల కోసం మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సాధారణ భక్తులకు ప్రాముఖ్యత ఇచ్చి ఎలాంటి బేధాలు చూపకుండా అమ్మవారి దర్శనభాగ్యం కల్పిస్తున్నామని ఈసందర్భంగా ఆయన అన్నారు.

## ఘనంగా శ్రీ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు




పీలేరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త:

పీలేరు యల్లమంద క్రాస్ వద్ద శ్రీ బాబు జగజీవన్ రావు జయంతిని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు కలిసి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ జగజ్జీవన్ రావు గురించి వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లప్ప మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు ఆరాధ్య దైవమైన బాబు జగజ్జీవన్ రావు జయంతిని అందరము కలిసి జరుపుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని చిన్న ఎల్లప్ప తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు వర్గాలు ఎప్పుడైతే మనమందరము ఒకటి అవుతా మో అప్పుడు స్వర్గస్తులైన మన ఆరాధ్య దైవము డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డాక్టర్ శ్రీ బాబు జగజీవన్ రావ్ ఆశయాలను కొనసాగించిన వారు అవుతామని చిన్న ఎల్లప్ప తెలియజేశారు . ఇక్కడికి విచ్చేసిన అన్ని వర్గాల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ గుండ్లూరు సదాశివకుమార్ ,సుధాకర పీలేరు మండల ఎస్సీ సెల్ వైసిపి అధ్యక్షులు వెంకటేశ్వర్లు పీలేరు వైసీపీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చిన్న ధరణి రమణ సతీష్ నాయక్ వీరితోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొని జయంతిని జయప్రదం చేసినారు.

## శ్రీ కోదండరామస్వామి వారి ఊరేగింపు ఈ పుష్ప పల్లకి వేడుకల్లో

### రాష్ట్ర టిడిపి తెలుగు యువత శ్రీరామ్ చినబాబు



రామసముద్రం ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రామసముద్రం మండలం కమ్మువారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి వారి ఉరుగింపు శనివారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి ఊరేగింపు చేసారు.చుట్టూ ప్రక్కల గ్రామాల నుండీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.రాష్ట్ర టిడిపి తెలుగు యువత అద్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఈ వేడుకలలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాజీ సర్పంచ్ చలపతి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, వెంకటరమ నాయుడు,కే రెడ్డప్ప,నవీన్ కుమార్, తెలుగు యువత నాయకులు శ్రీనాథ్, అశోక్, రాజు,బీజేపీ శ్రీకాంత్,భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## అణగారినవర్గాల ఆశాజ్యోతి డా: బాబు జగజ్జీవన్ రామ్

### ప్రజాసంఘాల ఐఖ్య వేదిక

రాయచోటి ఏప్రిల్ 5 ప్రభాతవార్త



భారతదేశమాజీ ఉప ప్రధాని డా"బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ దినం రాయచోటిపట్టణం తహసీల్దార్ ఆఫీస్ ప్రక్కన అంబేద్కర్ విగ్రహం వద్ద బాబుజగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ బీహార్ రాష్ట్రం బో పూర్ జిల్లా చాంద్వాఅనే గ్రామంలో అంటరాని కులం లో శోభిరామ్, బాసంతిదేవి లకు 05/04/ 1908న జన్మించారన్నారు. పట్టుదలతో ఉన్నత విద్యనభ్యసించాడు. విద్యార్థి దశలోనే ఉద్యమాలు చేసి స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీతో కలసి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారన్నారు. ఆయన 50 సంవత్సరములు ఉత్తమ పార్లమెంటీరియన్ గా ప్రపంచరికార్డ్ సాధించాడన్నారు. 30 సంవత్సరాలపాటు కేంద్ర మంత్రిగా 8శాఖ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన మేధావి జగ్జీవన్ రామ్ అన్నారు. బిసి ల రిసర్వేషన్ల కొరకు డా. అంబెడ్కర్ తనమంత్రిపదవికి రాజీనామాచేయగా అయన మాట నిలబెడుతూపార్లమెంట్ లో కొట్లాడి బిసిలకు రిజర్వేషన్ సాధించాడన్నారు.రక్షణ మంత్రిగా పనిచేసినప్పుడు పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ విముక్తి కొరకు శత్రుదేశం అయిన పాకిస్తాన్ భూభాగంలో నిలబడి యుద్ధం చేసిగెలిచి పాకిస్తాన్ సైన్యం 80 వేల మందిని మోకాళ్ళపై నిలబెట్టిన ఘనత జగజ్జీవన్ రావుకే దక్కుతుందన్నారు. ఆయన హరిత విప్లవాన్ని తీసుకొచ్చి రైతులకు గిట్టుబాటు ధరతో పాటు దేశం లో ఆహార ఉత్పత్తులు తయారుచేసిన గొప్ప మేధావన్నారు. చదువు రాని వాళ్లకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గ్యాంగ్ మాన్లుగా గ్యాంగ్ లో పనిచేసే వారిగా దాదాపు లక్ష మందికి ఉద్యోగాలు రూపకల్పన చేసిన మహా విత్తన్నారు.15 కిలోమీటర్లకు ఒక పోస్ట్ ఆఫీస్ నెలకొల్పిన ఘనుడని ఆయనను కొనియాడారు. శ్రామికులు 8 గం"లు మాత్రమే పనిచేసేవిధంగా చట్టాన్ని తీసుకొచ్చాడు అన్నారు. మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో మొదటి దళిత ఉప ప్రధానిగా 2సం" పనిచేశాడన్నారు. 1986జులై 6న ఆయన తుది శ్వాస విడిచారన్నారు.సామాజిక న్యాయం, సమానత్వంతోపాటు కులరహితసమాజం సాధించినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టీ ఈశ్వర్, పి రెడ్డెయ్య, ఏపీ ఎన్జీవోస్ తాలూక ప్రెసిడెంట్ డి వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీ ఎన్జీవోస్ మాజీ సెక్రటరీ పి రాజా, తాతయ్య, గంగాధర్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మరియు ప్రజాస్వామికావాదులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలు బూతు స్థాయిలో చేరాలి

### చల్లపల్లి నరసింహారెడ్డి

తంబళ్లపల్లె ఏప్రిల్ 5 ప్రభాతవార్త ః



కేంద్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో నుండి బూత్ స్థాయికి చేరడానికి కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తంబళ్లపల్లెలో బిజెపి మండల అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో పండిత్ దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్ధాంతం, చరిత్ర, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ప్రశిక్షణ కార్యక్రమం ద్వారా కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం, నిబద్ధత పెంపొందిస్తూ, సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో బిజెపి ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ పార్టీ కోసం చేసిన కృషి కార్యకర్తలు అందించిన సహకారం పై అభినందించారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వక్తలు మోహన్, శశి, రమణారెడ్డి, ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి, డాక్టర్ సిద్ధారెడ్డిలు సిద్ధాంతం మార్గం, సేవే ధ్యేయం, బలమైన భారత్ కోసం బిజెపి ప్రయాణం అనే నినాదాన్ని నినదించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షుడు రామస్వామిరెడ్డి, మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి

మదనపల్లె, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:



నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు, భారతీయ అంబేద్కర్ సేన(బాస్) ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మదనపల్లె రూరల్ మండలం పోతబోలు గ్రామంలోని విశ్రాంత మండల విద్యాధికారి ప్రజాకవి పోతబోలు రెడ్డప్ప ఇంటి వద్ద ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాస్ ప్రతినిధులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాస్ పిటిఎం శివప్రసాద్, ప్రజాకవి రెడ్డప్ప, డాక్టర్ సి.చంద్రయ్య, విశ్రాంత డిప్యూటి జైలర్ బి.లక్ష్మినారాయణ, ఎస్‌సి, ఎస్‌టి యాక్‌ట నిఘా మరియు పర్యవేక్షణకమిటీ సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ప్రభుత్వ ఉద్యోగులు సుధాకర్, తదితరులు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమయోధుడుగా రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా సంఘ సంస్కర్తగా, ఓటమి ఎరుగని రాజకీయ నాయకుడిగా, మూడుదశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగిన ఏకైక వ్యక్తగా కార్మిక ఉద్యోగ ఉపాధి సమాచార రవాణ, రైల్వే వ్యవసాయం, ఆహారం, రక్షణ, నీటిపారుదల, వంటి మంత్రిత్వశాఖలను సమర్థవంతంగా నిర్వహించి భారత ఉప ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 1908లో ఏప్రిల్ 5న జన్మించి 1986 జులై6న తుదిశ్వాస విడిచారని తెలిపారు. పలువురు వక్తలు ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, బాస్ నాయకులు సొన్నికంటి రెడ్డప్ప, జివి.రమణ, బి.నరసింహులు, ఎస్.లక్ష్మినారాయణ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్



పీలేరు, ఏప్రిల్ 05 ప్రభాతవార్త:

మండలంలోని స్థానిక తిరుపతి మార్గంలోని ఏసీఎల్ఎం చర్చిలో ఆదివారం ఈస్టర్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ బి. జర్మీయా మాట్లాడుతూ యేసుక్రీస్తు సిలువ చేయబడిన తరువాత మూడో రోజు మరణాన్ని జయించి తిరిగి సజీవుడుగా వచ్చిన వృత్తాంతాన్ని వివరించారు. మానవ చరిత్రలో యేసుక్రీస్తు సిలువ చేయబడిన శుక్రవారం, మూడో రోజువచ్చిన ఆదివారం ఎన్నటికీ మరచిపోలేనివని తెలిపారు. యేసుక్రీస్తు మానవరూపం దాల్చి రక్షకుడుగా ఈ లోకానికి తన పరమ తండ్రి ఆదేశాలు. అమలు పరచడానికి విచ్చేసిన దైవ కుమారుడని వివరించారు. ఆనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి, అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోజా, జాషువా, జాన్ స్టీఫెన్ సన్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాకు సత్యం రామలింగ నాయకర్ పేరు ప్రతిపాదన



పీలేరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త:

పీలేరులో అగ్ని(వన్నీ) కుల క్షత్రియులకు సంబంధించి రెండు ప్రతిపాదనలు సత్యం రామలింగ నాయకర్ గారు, కాకినాడలో విద్యాసంస్థల ఏర్పాటు చేసి, పిల్లలకు, భోజన వసతి, ఉజిత హాస్టల్ ఏర్పాటు చేసి కాకినాడ జిల్లాలో ఎంతో మంది నీ విద్యావంతులని, చేసినటువంటి సత్యం రామలింగ నాయకర్ గారి పేరు, కాకినాడ జిల్లాకి పేరు పెట్టాలని, ప్రతిపాదించడం అయినది. అంతర్వేది దేవాలయం నిర్మాణం చేసినటువంటి కోపనాతి కృష్ణమ వారసులు, కోపనాతి శ్రీనివాసరావును ఫౌండర్ చైర్మన్‌గా నియమించాలని, రెండు ప్రాధాన్యాలు ఏకగ్రీవముగా చేయడమైనది. ఈ కార్యక్రమంలో బెంగళూరు, లక్ష్మణ్ , బాలాజీ, తి,బలరాం, జ్ఞానేంద్ర,గి విజయ్ కుమార్, గోపి, విజయ, నాగార్జున, సాగర్, వరదరాజులు పాల్గొన్నారు.


## అనాథ వృద్ధురాలికి అండగా ఏపీ ఎస్.యు.ఎఫ్ ఎన్జీవో

మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మదనపల్లె పట్టణ శివారులో ఎండలో అనాథగా, మతిస్థిమితం లేక రోడ్డుపై పడి ఉన్న ఓ వృద్ధురాలిని ఏపీ ఎస్ యు ఎఫ్ ఎన్జీవో సంస్థ అండగా నిలిచి తమ ఉదారతను చాటుకున్నారు. పుంగనూరు రోడ్డులోని కనుమ గంగమ్మ గుడి సమీపం డ్రైవర్స్ కాలనీ వద్ద గత కొన్ని రోజులుగా ఓ వృద్ధురాలు ఎండలో తిండి, నీడ లేక అల్లాడుతోంది. మతిస్థిమితం లేని ఆమె దీనస్థితిని గమనించిన మదనపల్లె డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ నాయక్, రమేష్ లు, ఏపీ ఎస్.యు.ఎఫ్ ఎన్జీవో బృందాన్ని సంప్రదించి, ఆ వృద్ధురాలిని సురక్షిత ప్రాంతానికి తరలించేలా చర్యలు చేపట్టారు. స్థానిక డ్రైవర్స్ కాలనీ వాసుల సహకారంతో ఆమెను వృద్ధాశ్రమానికి తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆమెను ఆశ్రమానికి తరలించే వరకు ఎండ దెబ్బ తగలకుండా తాత్కాలికంగా ఒక నీడ ఉన్న ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఆమెకు నిత్యం పోషకాహారం అందేలా డ్రైవర్స్ కాలనీ వాసులు బాధ్యత తీసుకున్నారు. ఆపదలో ఉన్న వృద్ధురాలిని ఆదుకోవడంలో చొరవ చూపిన పోలీస్ సిబ్బందిని, ఎన్జీవో టీమ్‌ను మరియు కాలనీ వాసులను పలువురు అభినందిస్తున్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు




కేవీ పల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:

డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా పీలేరు మార్కెట్ యార్డ్ సమీపంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ పీలేరు నియోజకవర్గం ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి, కమిటీ డైరెక్టర్లు కిషోర్ నాయుడు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ కల్ప రవి, టిడిపి సీనియర్ నాయకులు పోలిశెట్టి సురేంద్ర,మోడల్ కాలనీ రమణారెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ బాషా, వెంకీ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి

రాయచోటి ఏప్రిల్ 5 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ : చీకటిని చెరిపేసిన వెలుగుదినం. నిరాశను జయించిన ఆశదినం. ప్రభువు పునర్జీవంతో పవిత్రమైన ఈస్టర్ పర్వదినం. క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## జోరుగా పీలేరు చిత్తూరు రోడ్డు పనుల ముమ్మరం

### వార్తకు స్పందన

పీలేరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



పీలేరు చిత్తూరు జాతీయ రహదారి సమీపంలో పీలేరు క్రాస్ రోడ్డు నుండి దొడ్డేపల్లి గ్రామం కాకులారం పల్లి వరకు నేషనల్ హైవే పనులను ఆపి వేయడం అందరికీ తెలిసిందే అయితే పనులు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలతో పాటు సుదూర ప్రాంతాలకు ప్రతిరోజు ప్రయాణం చేసే ప్రయాణికులు అధికారులు సమస్యను పలుమార్లు వార్త పత్రికకు తెలియజేయడంతో వార్త దినపత్రికలు పలుమార్లు ఆగిపోయిన చిత్తూరు రోడ్డు పనులు అనే శీర్షికన ప్రచురించడంతో స్పందించిన స్థానిక తహసిల్దార్ శివకుమార్, ఎన్‌హెచ్ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ ,ఎంపీడీవో ,పోలీస్ తదితర అధికారులు స్థానిక శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి విషయం చెప్పడంతో స్పందించిన ఎమ్మెల్యే పలు శాఖల అధికారులతో సమావేశమై రైతులకు నష్టపోకుండా రోడ్డుకు వెళుతున్న భూమికి సరి సమానంగా నష్టపరిహారంతో పాటు పూర్తిగా ఇల్లు లేని వారికి మరో ప్రాంతంలో ఇల్లు నిర్మించేందుకు తగిన పారితోషకం మంజూరు చేయడంలో కీలక పాత్ర. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో చర్చించడమే కాకుండా రైతులకు నష్టపరిహారంతో మార్గం సులభమైంది .దీంతో జెసిబి హిటాచిలతో జోరుగా పీలేరు చిత్తూరు రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముద్దలదొడ్డిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తంబళ్లపల్లె ఏప్రిల్ 5 ప్రభాతవార్త ః

మండలంలోని ముద్దలదొడ్డి పంచాయతీలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. ఉదయం రాజంపేట టిడిపి రైతు సంఘం నాయకుడు వెంకట్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షురాలు సరస్వతిలు ముఖ్యమంత్రి సహాయని చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కూటమిపాలనలో ఎన్నడూ లేని విధంగా నిరుపేదల ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ చేయడం ద్వారా నిరుపేదలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ముద్దలదొడ్డి పంచాయతీలోని కూటమి ప్రభుత్వంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి, సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టిడిపి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి బిజెపితోనే సాధ్యం : చల్లపల్లి



పెద్దమండెం ఏప్రిల్ 5 ప్రభాతవార్త

దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే అది బిజెపితోనే సాధ్యమని అందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగుతుందని బిజెపి నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి అన్నారు ఆదివారం పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల బిజెపి నాయకులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వికసితభారత్ వైపు అన్ని దేశాలు చూస్తున్నాయని ప్రధాని మోదీ న్యాయకత్వం పాలన అభివృద్ధి చూసి ఆకర్షితులవుతున్నారని అన్నారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు రైతు సేవ మన్ కి బాత్ పీఎంఏవై తదితర ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాలని అందుకు వాట్సాప్ గ్రూపులు ఇన్‌స్టాగ్రామ్ ఫేస్బుక్ తదితర గ్రూపుల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియపరిచే విధంగా చర్యలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివారెడ్డి కార్యదర్శి రమణారెడ్డి జి శ్రీరాములు తోట శ్రీరాములు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## భార్య వియోగం తట్టుకోలేక వ్యక్తి కాలు నరుక్కొని ఆత్మహత్యాయత్నం

మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



కుటుంబ కలహాలు, భార్య వియోగం తట్టుకోలేక ఓ వ్యక్తి తన కాలును కొడవలి తో నరుక్కని ఆత్మహత్యకు యత్నించిన సంఘటన మదనపల్లెలో కలకలం రేపిం ది. బాధితుని సోదరి కథనం మెరుగు వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం చింతామణి తాలూకా నారాయణ హళ్లికి చెందిన శ్రీరాములు (35) కు 15 ఏళ్ల క్రి తం పవిత్రతో వివాహమైంది. భవన కార్మికుడిగా పనిచేస్తూ ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. అయితే, నెల రోజుల క్రితం భార్య పవిత్ర అదే ఊరికి చెందిన మరో వ్యక్తితో వెళ్లిపోవడంతో శ్రీరాములు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అవమాన భారంతో తన ఇద్దరు పిల్లలను తీసుకుని మదనపల్లెలోని సోదరి ఇంటికి వచ్చేశాడు. ఆదివారం మాదిన కొండ అటవీ ప్రాంతానికి వెళ్లిన శ్రీరాములు, మద్యం సేవించి తన వెంట తెచ్చుకున్న కొడవలితో ఎడమ కాలును రెండుగా తెగిపోయేలా నరుక్కు న్నాడు. తీవ్ర రక్తస్రావమై చనిపోవాలనే ఉద్దేశంతో ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. అయితే నొప్పి భరించలేక అతను కేకలు వేయడంతో స్థానికులు గమనించి వెంటనే మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. శ్రీరాములు పరిస్థితి విషమంగా ఉండ టంతో వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి రెఫర్ చేశారు. బాధితుని సోదరి దేవి తన భర్త సాయంతో శ్రీరా ములును తిరుపతికి తరలించింది. ఈ ఘటనపై తాలూకా పోలీసులు విచారణ చేపట్టారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

సిద్దవటం ఏప్రిల్ 5 ప్రభాతవార్త



11వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఆదేశాల మేరకు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పి రాజశేఖర్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు, అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ ఆయన అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పి రాజశేఖర్ మరియు ఆర్ఐ ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



ముద్దనూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:
ఏసు క్రీస్తు పునరుత్థానం(ఈస్టర్) పండగ పురస్కరించుకుని ఆదివారం మండలంలోని అన్ని చర్చిల్లో క్రైస్తవులు ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సిఎస్ఐ,ఆర్ సిఎమ్, మన్నా హెబ్రోన్,హోసన్నా ల్ చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఎల్ ఎమ్ కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ జెడి.వినయ్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తగూడెం చెందిన ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ పాల్ శ్రీధర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రెవరెండ్ జెడి.వినయ్ కుమార్,పాస్టర్ పాల్ శ్రీధర్ ఈస్టర్ పండగ యొక్క విశిష్టత గురించి క్రైస్తవులకు వివరించారు.మానవాళి కోసం ఏసు క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, అహింసా మార్గంలో నడుచుకోవాలన్నారు. ఏసు ప్రభువు చేసిన భోధనలు, ప్రేమ, శాంతి సందేశం గురించి వాక్యోపదేశం చేశారు. ఈస్టర్ వేడుకల్లో భాగంగా యువతీ, యువకులు, చిన్నారులు మహిళలు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా డ్యాన్సులు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు. సాయంత్రం కబడ్డీ, స్కిప్పింగ్,లెమన్ స్పూన్,మ్యూజికల్ చైర్స్, లాంగ్ జంప్,రన్నింగ్ మొదలైన ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి డ్యానియెల్ వినయ్ కుమార్,పాల్ శ్రీధర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్తులు,ఎల్ ఎమ్‌సి యూత్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి




ఎడ్యుకేషన్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :
బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు,భారత తొలి ఉప ప్రధాని,సమసమాజ స్థాపనకు కృషి చేసిన కృషీవలుడు అని వారు కొనియాడారు, రాజ్యాంగం అమలు కోసం చట్ట సభల్లో పోరాటం చేశారని, బడుగు బలహీవర్గాలకు అభివృద్ధి కోసం రాజ్యాంగంలో కల్పించిన హక్కుల అమలు కోసం కృషి చేశారు.కుల రహిత సమాజం కోసం అహర్నిశలు పోరాటం కొనసాగించారు. బాబు జగ్జీవన్ రామ్ సామజిక, సంఘసంస్కర్త అని వారు కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధనకు కృషి చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఒరుగంటి నాగేంద్రబాబు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చింతలరాయుడు, రమణ పాల్గొన్నారు.

## నగల బ్యాగును బాధితుడికి అప్పగించిన పోలీసులు

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:
పట్టణంలోని ఆర్టీసీ బస్టాండుకు ఎదురుగా ఉన్న ఎస్ఎల్వీ లాడ్జీ వద్ద అనుమానాస్పదంగా ఉన్న బ్యాగు ఉన్నట్లు సమాచారం రావడంతో టుటౌన్ ఇన్‌స్పెక్టర్ తన సిబ్బందికి తనిఖీ చేయడం జరిగింది. అందులో బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించి లాడ్జీ ద్వారా బ్యాగుకు చెందిన వ్యక్తి సమాచారం సేకరించారు. బాధితుడు కలికిరి మండలం గుట్టపాలెం చెందిన పసుపులేటి సురేష్ (31)గా గుర్తించారు. బ్యాగులో సుమారు 15 తులాలు బంగారు నగలను బాధితుడికి అందజేయడం జరిగింది. బాధితుడు తన స్వగ్రామం నుంచి ప్రొద్దుటూరుకు ఓ వివాహ వేడుకకు హాజరై వివాహం అనంతరం గండికోట చూసేందుకు వెళ్తూ బ్యాగును మరిచిపోయినట్లు తెలిసింది. బ్యాగును బాధితుడికి అప్పగించడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సూచిక బోర్డులు ఏర్పాటు


మైదుకూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:




కడప జిల్లా మైదుకూరు నందు కడప కర్నూల్, బద్వేల్ పొద్దుటూరు హైవే లో వ్యతిరేక దిశలో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతుండడంతో అలాంటి ప్రమాదాల నివారణలో భాగంగా హైవే పై సూచికలు బోర్డులు మైదుకూరు అర్బన్ పోలీసులు ఏర్పాటు చేయడం జరిగింది. సి.ఐ కె రమణారెడ్డి మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ భాధ్యతగా హైవే పై అన్ని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని మీడియా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## ప్రదవశాత్తు ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ దుర్మరణం

ముద్దనూరు, ఏప్రిల్ 05 , ప్రభాతవార్త ;



ముద్దనూరు పులివెందుల ప్రధాన జాతీయ రహదారిలోని పెద్ద దుద్యాల గ్రామ సమీపన ఆదివారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని యానాది కాలనీకి చెందిన శ్రీనివాసులు 38 . ట్రాక్టర్ తోలుకుంటూ వెళుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పెద్ద టైర్ కింద పడి అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకునే లోపు మృ తి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త
డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, ఓబులరెడ్డి రమణా రెడ్డి, బద్వేలు మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు బీరం జయ రామి రెడ్డి, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు జహంగీర్ భాష, మాజీ కౌన్సిలర్ రవి, బద్వేలు మున్సిపాలిటీ మాజీ పట్టణ అధ్యక్షులు కొంకుల రాంబాబు, బిజివేముల రమణారెడ్డి, అశోక్ కుమార్ రాజు, బిజివేముల శ్రీనివాస రెడ్డి, పఠాన్ మోలాలి, రసూల్, సిమెంట్ షరీఫ్, బోవిళ్ళ నరసింహారెడ్డి, ఉపత్తి సుబ్బారెడ్డి, గాజులపల్లి రమణా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి,



కోటపాటి పెంచలయ్య, అందూరు వెంకట సుబ్బా రెడ్డి, దళిత నాయకులు బత్తలకూరి కేశవ, కమలాపురం బాలయ్య, మల్లయ్య, అనకర్ల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు విశేష పూజలు

దువ్వూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:





మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో వెలసిన మల్లేలమ్మ, బైరవ కొండయ్య గ్రామ దేవతలకు ఆదివారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ఠించి 3 సంవత్సరాలు అయినందున ఈ పూజా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ దేవతలకు గ్రామస్థులు మొక్కుబడులు చెల్లించారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హరి భజన, చెక్క భజన కార్యక్రమాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## జ్యోతి శ్రీగంగమ్మ జాతరకు ఏర్పాట్లు

సిద్దవటం ఏప్రిల్ 5 ప్రభాతవార్త



భక్తి భావ్యత, సంప్రదాయాల సమ్మేళనంగా జరిగే గంగమ్మ జాతరకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి సిద్దవటం మండలంలోని జ్యోతి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ జ్యోతి గంగమ్మ అమ్మ వారి జాతర ఈనెల 11 న అమ్మవారిని నిలబెట్టుట, సాయంత్రం అమ్మవారి చరిత్ర కథ, ఊరేగింపు, 12 తేదీ, రాత్రి కళాకారులచే కోలాటలు 13 తేదీ, వృషభ రాజములచే రాతి దూలం లాగుడు పోటీలు జరిపేందుకు ఏర్పాటు చేస్తున్నారు మొదటి బహుమతి 1,00,116, రెండవ బహుమతి 70,116, విరాళ దాతలు, విన్నపురెడ్డి రవిశంకర్ రెడ్డి, జ్యోతి శివారెడ్డి, పిన్నపురెడ్డి రాజా భార్గవ్ రెడ్డి, 3 వ బహుమతి, 45,116, విరాళ దాతలు పిన్నపురెడ్డి, చిన్నారెడ్డి, పిన్నపురెడ్డి రామమూర్తి నాయుడు, 4 వ బహుమతి 25,116, విరాళ దాతలు చిన్న వెంకటసుబ్బారెడ్డి, 5 వ బహుమతి 15,116, బోవిళ్ళ నరేష్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి బహుమతులు ఏర్పాటు చేశారు భక్తి, భావ్యత, సంప్రదాయ సమ్మేళనంగా జరిగే అమ్మవారి జాతరకు గ్రామస్తులు ఇతర మండల వాసులు ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి జాతర మహోత్సవం జయప్రదం చేయాలని గ్రామ పెద్దలు తెలిపారు వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాలు ఘనంగా ఏర్పాటు చేస్తున్నారు.

## నేటి సమాజానికి దార్శనికుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త.
నేటి సమాజానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దార్శనికుడని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం బద్వేలులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, ప్రముఖ రాజకీయవేత్తగా దేశానికి విశేష సేవలు అందించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సత్యాగ్రహం, క్విట్ ఇండియా, శాసనోల్లంఘన ఉద్యమాలలో క్రియాశీలంగా పాల్గొని ప్రజల అభిమానాన్ని సంపాదించి"బాబూజీ"గా ప్రసిద్ధి పొందారని తెలిపారు. స్వాతంత్రం అనంతరం కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా, పార్లమెంట్ స్పీకర్‌గా, ఉప ప్రధానిగా సేవలందించి పార్లమెంటు చరిత్రలో మైలురాయిగా నిలిచారని చెప్పారు. సామాజిక సమానత్వం, కులరహిత సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని, కార్మిక చట్టాల మార్పులు, వ్యవసాయ రంగ సంస్కరణల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని వివరించారు. యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని, ఆయన ఆశయ సాధనకే నిజమైన నివాళి అవుతుందని సూచించారు. పాలకులు ఆయన ఆశయాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె. సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి. శివప్రసాద్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్. పవన్ కుమార్, బద్వేల్ మండల అధ్యక్షుడు ఎస్. దేవానందం, మండల కార్యదర్శి సి. హెచ్. సాగర్, ఉపాధ్యాయులు జాలా గురయ్య, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.




## చిరస్మరణీయుడు బాబు జగజీవన్ రామ్



జగజ్జీవన్ రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మందశీను, వాణి

రాజంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవా
సమాజంలో సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ చిరస్మరణీయుడని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు అన్నారు. జగజీవన్ రామ్ 119 వ జయంతి పురస్కరించుకొని మండల పరిధిలోని ఊటుకూరు అరుంధతి వాడలో మందా శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా, ఆర్థిక శాఖ మంత్రిగా జగజీవన్ రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం పార్లమెంట్ నియోజకవర్గ ఉపధ్యక్షురాలు డి. వాణి వర్మ, వార్డు సభ్యులు గొంటు సుబ్రహ్మణ్యం, ముళ్ళపూడి సుబ్బరాయుడు, ఎస్సీ నాయకులు రామ్మోహన్, కళారి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజానికి దార్శనికుడు డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్





పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:
నేటి సమాజానికి డాక్టర్ బాబు జగ్జీ వన్ రామ్ దార్శనికుడని మహాత్మా జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షుడు సగిలి జాకోబ్,మాదిగ దండోరా ఉద్యోగ సంఘం ,దళితనేతలు పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకొని ఆదివారం ఉదయం పోరుమామిళ్ల పట్టణంలో ని అంబేద్కర్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్.బాబు జగ్జీవ న్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, రాజకీయవేత్తగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, ఉపప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్, అంచెలంచెలుగా ఎదిగి దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించాడన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో భాగంగా సత్యాగ్రహం, క్విట్ ఇండియా, శాసనోల్లంఘన ఉద్యమం వంటి వాటిలో క్రియాశీలకంగా పాల్గొని, ప్రజల చేత బాబూజీ అని పిలిపించుకుంటూ దేశ ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నాడన్నారు. సామాజిక సమానత్వం అమలుకోసం, కుల రహిత సమాజం కోసం ఎంతగానో కృషి చేశాడన్నారు. స్వాతంత్ర్య అనంతరం భారత ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, పార్లమెంట్ స్పీకర్‌గా ఉప ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసే పార్లమెంటు చరిత్రలో మైలురాయిగా నిలిచాడన్నారు. తాను చేపట్టిన పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తిగా గుర్తింపు పొందా డని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపిస్తూ దళితబంధుగా కీర్తించబడ్డారన్నారు. కార్మిక చట్టాల్లోమార్పుల కోసం, వ్యవసాయ రంగంలో సంస్కరణల కోసం అనేక పోరాటాలు చేసి, వాటిని సాధించిపెట్టి పేదలపక్షపాతిగా కీర్తించబడ్డారని తెలిపారు. ఇలాంటి మహనీయుని అడుగుజాడల్లోనేటి యువత నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరాములు, కమలాపురం ప్రసాద్, ఈశ్వర్, ప్రసాద్రావు, దేవరాజు, సింహారాయలు, సునీత, రామప్ప, సగిలి ప్రసాద్, విజయకుమార్, మనోజ్ కుమార్, జనార్దన్ రావు, బీపీఎం సిద్దయ్య, నారిపోగు మనోజ్ సాగర్, రాహుల్ రిషి, విష్ణు, శశి, సన్నీ. తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మారెడ్డికి ఘన సన్మానం



బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 05 ప్రభాతవార్త :
బద్వేల్ పట్టణంలో ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలలో అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ అడ్వకేట్ దేవిరెడ్డి బ్రహ్మారెడ్డిని ఆదివారం బద్వేల్ పట్టణానికి చెందిన అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కే,వి సుబ్బారావు, తులసి వెంకట శివ నారాయణ, పబ్బతి చక్రపాణి, జొన్నలగడ్డ సుధాకర్, ఆవోపా సెక్రెటరీ సి,వి నాగేశ్వరరావు, వల్లంకొండు వెంకటరమణ తో పాటు పలువురు మర్యాదపూర్వ కలిసి పూల బొకే శాలువా పూలమాలతో సత్కరించి స్వీట్ బాక్స్ అందజేసి అభినందనలు తెలిపారు,అనంతరం పలురు ఆర్యవైశ్య ప్రముఖులు వ్యాపారస్తులు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలోని పెద మధ్య తరగతి ప్రజలకు అవసరమైన వారికి ఉచిత న్యాయ సలహాలు అందజేస్తూ కృషి చేయాలని వారు కోరారు, అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవి రెడ్డి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఆర్యవైశ్యలకు, పేద మధ్యతరగతి ప్రజలకు ఎవరికి ఏ న్యాయ సలహాలు అవసరమైన తాము ఎప్పుడు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు,తమపై ఆర్యవైశ్యులకు ఉన్న ప్రేమ అభిమానం ఎప్పటికీ మరువలేమన్నారు, ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీనివాసులు, పలువురు పాల్గొన్నారు.

## గాయపడిన యువకుడు మృతి

రాజుపాళెం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వెలవలి గ్రామానికి చెందిన ఎల్లప్ప గారి పెద్ద ఖాదరయ్య(39) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయాలపై చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ విషయమై రాజుపాళెం హెడ్ కానిస్టేబుల్ ప్రసా ద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళి తే...శనివారం వెలవలి, తొండలదిన్నె గ్రామాల మధ్యలో పెద్ద జొన్నవరం క్రా స్ రోడ్డు వద్ద మృతుడు ఖాదరయ్య బైక్ పై వెలవలి గ్రామానికి వస్తుండగా ప్రవేట్ పాఠశాల బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలైనవి, ప్రొద్దుటూరు ఆ స్పత్రికి 108 వాహనం ద్వారా తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు సమాచారం. ఈ విషయమై రాజుపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీతారాముల వారి నూతన విగ్రహాల ప్రతిష్ట కళ్యాణం




మైదుకూరు,ఏప్రిల్ 05, ప్రభాతవార్త:
కడప జిల్లా మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డి పల్లి పంచాయతి ముసల్ నాయని పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల కల్యాణ రామస్వామి విగ్రహ ప్రతిష్ఠ 06 తేదీ సోమవారం నుండి 08 బుధవారం వరకు పూజలు హోమాలు కార్యక్రమాల అనంతరం బుధవారం సీతారాముల కళ్యాణం జరుగుతుంది. ఈ మూడు రోజులపాటు మధ్యాహ్నం సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేయడానికి ఆలయ పెద్దలు గ్రామ ప్రజలు నిర్ణయించారు. ఆలయ ప్రతిష్ట సీతారాముల కల్యాణ మహోత్సవంలో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలు కోరారు.

## బాబూ జగ్జీవన్ రామ్ దార్శనికుడు, దేశభక్తుడు



వేంపల్లి:ఏప్రిల్ 05 ప్రభాతవార్త
భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమర యోధుడు, గొప్ప పరిపాలనా అధ్యక్షుడు, దార్శనికుడు, దేశభక్తుడు అని రాజ్య సభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. జగ్జీవన్ రామ్ 119వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఆదివారం వేంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్రం కోసం క్విట్ ఇండియా ఉద్య మంలో పాల్గొని జైలు జీవితం గడిపిపాడు అన్నారు.1969 నుంచి 1972 వరకు మూడు సంవత్సరాలు ఏఐసిసి అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేశారు. ।విగిగేది ని పెంచి పోషించారు.1946 నుంచి 1986 వరకు 40 సంవత్సరాల పాటు ఏకధాటిగా బీహార్ లోని ససారం లోక్ సభ నియోజకవర్గ నుంచి ఎన్నికై ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.ఆయన ఓటమి ఎరుగని రాజకీయ నాయకుడు.30 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రిగా జాతీయ రికార్డ్ నెల కొల్పాడు. నెహ్రూ, ఇందిరమ్మల మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా సామాజిక ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టారు.కేంద్ర వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం తెచ్చారు.రక్షణ మంత్రిగా భారత్ పాక్ యుద్ధంలో వీరోచిత పాత్ర పోషించారు. స్వయంకృషి, స్వీయ ప్రతిభకు జగ్జీవన్ రామ్ మా రుపేరు.మహాత్ముని అందరూ బాపూజీ అంటే జగ్జీవన్ రామ్ ను బాబూజీ అనే వారు. ఆయన జీవితం ప్రతి భారతీయునికి, కాంగ్రెస్ వాదికి ఆదర్శం, అనుసరణీయం,మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసిరెడ్డి కొనియాడారు. జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సీని యర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, బుల్లె ట్ రాజా, రవి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధతపై సంబరాలు



బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త
అమరావతి రాజధానికి చట్టబద్ధత లభించిన సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కూటమి నాయకులతో కలిసి కార్యాలయ ఆవరణలో రంగవల్లులు వేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు "జై ఆంధ్రప్రదేశ్", "జై అమరావతి" నినాదాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరావతి అభివృద్ధి నిరంతరంగా కొనసాగాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాజధాని నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. రాజధాని కోసం రైతులు, ప్రజలు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు అధికారులు బాధ్యతలు

దువ్వూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:
మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో సోమవారం నుండి ఆయా గ్రామ పంచాయతీలకు నియమించిన అధికారులు పరిపాలన బాధ్యతలు చేపడు తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. సర్పంచ్ ల పదవీ కాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియ నందున అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ గ్రామ పంచాయతీలకు మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా ని యమించారు. వీరందరూ సోమవారం నుండి బాధ్యతలు చేపడుతున్నట్లు తెలి పారు. ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టిన తర్వాత వేసవికాలం అయి నందున మంచినీటి సమస్య అలాగే ఉపాధి హామీ పనులు, ఇంటి పన్ను, నీటి పన్ను వసూళ్లపై దృష్టి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక అధికారుల నియా మకం తర్వాత గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.